# PART-V
## ENVIRONMENTAL STUDIES

**121.** Locate the true statements with respect to a 'hinge joint'.
A) It allows the forearm to bend forward only
B) It allows the forearm to bend backward only
C) It allows the knee to bend backward only
D) It allows the knee to bend forward only

మడతబందు కీలుకు సంబంధించి ఈ క్రింది వానిలో సరియైనది.
A) ముంజేతిని ముందు వైపునకు మాత్రమే వంగనిస్తుంది
B) ముంజేతిని వెనుకకు మాత్రమే వంగనిస్తుంది
C) మోకాలును వెనుకకు మాత్రమే వంగనిస్తుంది
D) మోకాలును ముందు వైపుకు మాత్రమే వంగనిస్తుంది
(1) B), C)
(2) A), C)
(3) D), C)
(4) B), D)

**122.** Identify the mismatch.
A) Incisors - biting and cutting
B) Canines - grinding
C) Premolars - chewing
D) Molars - tearing

తప్పుగా జతపరచబడిన దానిని గుర్తించుము.
A) కొరుకు దంతాలు - కొరుకుట మరియు ముక్కలుచేయుట
B) కోరదంతాలు - విసరుట
C) నమలు దంతాలు - నములుట
D) విసరుదంతాలు - చీల్చుట
(1) A), C)
(2) C), D)
(3) B), C)
(4) B), D)

**123.** Number of umpiring officers in a Kabaddi game is ........

కబడ్డీ ఆటను పర్యవేక్షించే అధికారుల సంఖ్య ........
(1) 2
(2) 4
(3) 6
(4) 8

**124.** Identify the correct statements related to 'cross-pollination'.
A) Occurs only in unisexual flowers
B) The pollen grains of the flower can reach the ovule of the same flower
C) Needs the help of pollinating agents
D) Seeds produced are often more healthy than the seeds produced by self-pollination

పరపరాగ సంపర్కానికి సంబంధించి సరిగా యివ్వబడినది.
A) ఏకలింగ పుష్పాలలో మాత్రమే జరుగుతుంది
B) పుష్పంలోని పరాగ రేణువులు, అదే పుష్పంలోని అండాలను చేరగలవు
C) పరాగ సంపర్కం జరిపే వాహకాలు సహాయ పడతాయి
D) ఈ విధానంలో ఏర్పడిన విత్తనాలు, స్వపరాగ సంపర్కం వల్ల తయారైన విత్తనాల కంటే ఆరోగ్యంగా ఉంటాయి
(1) A), D)
(2) B), C)
(3) A), B)
(4) C), D)

125. In the life history of a frog, the hormone that initiates the process of metamorphosis is .............
(1) Adrenaline
(2) Aldosterone
(3) Cortisol
(4) Thyroxin

కప్ప జీవిత చరిత్రలో, రూప విక్రియ ప్రక్రియను ప్రారంభించే హార్మోను .............
(1) ఎడ్రినాలిన్ (2) ఆల్డోస్టీరోన్
(3) కార్టిసాల్ (4) థైరాక్సిన్

126. While running, the heartbeat speeds up. The nervous system responsible for this is the ..........
(1) central nervous system
(2) sympathetic nervous system
(3) peripheral nervous system
(4) parasympathetic nervous system

పరుగెత్తుతున్నపుడు, హృదయ స్పందనలు వేగంగా జరుగుతాయి. దీనికి కారణమైన నాడీ వ్యవస్థ .......
(1) కేంద్ర నాడీ వ్యవస్థ
(2) సహానుభూత నాడీ వ్యవస్థ
(3) పరిధీయ నాడి వ్యవస్థ
(4) సహానుభూత పరనాడీ వ్యవస్థ

127. To control rats, one should add this chemical to their bait.
(1) Zinc phosphide
(2) 2, 4-dichlorophenoxy acetic acid
(3) Naphthalene acetic acid
(4) Indole butyric acid

ఎలుకల నివారణకు, ఎరకు కలపవలసిన రసాయనము.
(1) జింక్ ఫాస్ఫైడ్
(2) 2, 4-డైక్లోరోఫినాక్సి ఎసిటిక్ ఆమ్లం
(3) నాఫ్తలీన్ ఎసిటిక్ ఆమ్లము
(4) ఇండోల్ బ్యుటిరిక్ ఆమ్లము

128. A doctor advised a patient to take citrus fruits regularly because the patient is suffering from ...........
(1) red rashes on the body
(2) crooked legs
(3) swelling and bleeding of gums
(4) cough with sputum

ఒక వైద్యుడు, నిమ్మజాతికి చెందిన పండ్లను వాడవలసిందిగా ఒకరోగికి సలహా యిచ్చినాడు, ఎందుకంటే ఆరోగికి వచ్చిన వ్యాధి ..............
(1) శరీరంపై ఎర్రని మచ్చలు
(2) వంకర తిరిగిన కాళ్ళు
(3) పంటి చిగుళ్ళు వాచి, రక్తం కారటం
(4) కళ్ళితోకూడిన దగ్గు

129. In the process of preparation of cement, the products formed when pulverized limestone and clay are heated are .............
(1) calcium silicates and calcium aluminates
(2) calcium silicates and calcium bicarbonate
(3) ferrous silicates and ferrous aluminates
(4) ferrous carbonates and ferrous bicarbonates

సిమెంటు తయారీలో, పల్వరైజ్ అయిన సున్నపురాయిని మరియు బంకమట్టిని వేడి చేసినపుడు ఏర్పడు పదార్థాలు ..............
(1) కాల్షియం సిలికేటులు మరియు కాల్షియం అల్యూమినేటులు
(2) కాల్షియం సిలికేటులు మరియు కాల్షియం బైకార్బొనేటులు
(3) ఫెర్రస్ సిలికేటులు మరియు ఫెర్రస్ అల్యూమినేటులు
(4) ఫెర్రస్ కార్బొనేట్లు మరియు ఫెర్రస్ బైకార్బొనేట్లు

**130.** It is found that in a particular area, the proportion of atmospheric nitrogen is found less. Identify the reason.

(1) More animals are present
(2) Ground water is more
(3) Plants bearing root nodules are present abundantly
(4) Decomposers are less

వాతావరణములోని నత్రజని పరిమాణము, ఒక నిర్ణీత ప్రదేశములో తగ్గినట్లుగా గమనింపబడింది. దీనికి గల కారణము గుర్తించుము.

(1) ఎక్కువ జంతువులున్నాయి
(2) భూగర్భజలం ఎక్కువగా ఉంది
(3) వేర్ల పై బుడిపెలు కలిగిన మొక్కలు ఎక్కువగా ఉన్నాయి
(4) విచ్ఛిన కారులు తక్కువగా ఉన్నాయి

**131.** The diseases communicable by air are ................

(1) diphtheria, typhoid
(2) rubella, flu
(3) filaria, tuberculosis
(4) conjunctivitis, malaria

గాలి ద్వారా వ్యాపించే అంటు వ్యాధులు ...........

(1) డిఫ్తేరియా, టైఫాయిడ్
(2) తట్టు, ఫ్లూ
(3) బోధకాలు, క్షయ
(4) కండ్లకలక్, మలేరియా

**132.** Hard water does not give a lather with soap because ............

(1) it is highly coloured
(2) it contains suspended impurities
(3) it contains sodium chloride
(4) it contains carbonates of clacium and magnesium

కఠిన జలము సబ్బుతో నురగ నివ్వదు దీనికి కారణము

(1) దానికి ఎక్కువ రంగు ఉంటుంది
(2) దానిలో తేలియాడే మలినాలుంటాయి
(3) దానిలో సోడియం క్లోరైడ్ ఉంటుంది
(4) దానిలో కాల్షియం మరియు మెగ్నీషియంల కార్బోనేట్లు ఉంటాయి

**133.** The minimum age limit for election to the post of a sarpanch, grama panchayat member, mandal parishad territorial constituency (MPTC), and member of zilla parishad territorial constituency (ZPTC) is ..................

(1) 18 years for grama sarpanch and MPTC member and 21 years for ZPTC member
(2) 18 years for all grama sarpanch, MPTC and ZPTC members
(3) 18 years for grama sarpanch, 21 years for MPTC and ZPTC members
(4) 21 years for all grama sarpanch, MPTC and ZPTC members

గ్రామ పంచాయతి సర్పంచ్, మండల పరిషత్ ప్రాదేశిక సభ్యుడు మరియు జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులను ఎన్నుకొనుటకు ఓటర్లకు ఉండవలసిన కనీస వయస్సు

(1) 18 సం॥ లు గ్రామ సర్పంచకు మరియు మండల పరిషత్ ప్రాదేశిక సభ్యునికి; 21 సం॥ లు జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యునికి
(2) 18 సం॥ లు గ్రామ సర్పంచ్, మండల పరిషత్ ప్రాదేశిక సభ్యుడు మరియు జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులందరికి
(3) 18 సం॥ లు గ్రామ సర్పంచ్‌కు, 21 సం॥ లు మండల పరిషత్ ప్రాదేశిక సభ్యుడు మరియు జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులకు
(4) 21 సం॥ లు గ్రామ సర్పంచ్, మండల పరిషత్ ప్రాదేశిక సభ్యుడు మరియు జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులందరికి

134. Ramaiah has a son and a daughter. The daughter has a daughter. The relationship between Ramaiah's son and daughter's daughter is ............

(1) uncle – niece

(2) grandfather – granddaughter

(3) brother-in-law – sister-in-law

(4) brother – sister

రామయ్యకు ఒక కొడుకు మరియు ఒక కూతురు. ఆ కూతురుకు ఒక కూతురు ఉంది. రామయ్య కొడుకు, కూతురు యొక్క కూతురుకు మధ్య గల సంబంధం ............

(1) మేనమామ – మేనకోడలు

(2) తాతయ్య – మనమరాలు

(3) బావ – మరదలు

(4) అన్నయ్య – చెల్లెలు

135. The area of Andhra Pradesh is .....

(1) 2,57,045 sq. kms.

(2) 2,77,504 sq. kms.

(3) 2,75,045 sq. kms.

(4) 2,70,455 sq. kms.

ఆంధ్రప్రదేశ్ యొక్క వైశాల్యం .............

(1) 2,57,045 చ.కి.మీ.

(2) 2,77,504 చ.కి.మీ.

(3) 2,75,045 చ.కి.మీ.

(4) 2,70,455 చ.కి.మీ.

136. In the Braille script, the English letter, "I" can be identified with which of these raised round marks?

(1) Left middle and right top raised round marks

(2) Left top and right middle raised round marks

(3) Left top and right top raised round marks

(4) Raised round marks on the left top and left bottom

బ్రెయిలి లిపిలో ఇంగ్లీషు అక్షరము "I" ను ఈ విధమైన ఉబ్బెత్తు చుక్కలద్వారా గుర్తించవచ్చును.

(1) ఎడమ గడిలో మధ్య మరియు కుడి గడిలో పైనగల ఉబ్బెత్తుచుక్కలు

(2) ఎడమ గడిపైన మరియు కుడిగడి మధ్య ఉబ్బెత్తు చుక్కలు

(3) ఎడమ గడిపైన మరియు కుడిగడిపైన ఉబ్బెత్తు చుక్కలు

(4) ఎడమవైపున పైగడి మరియు క్రిందిగడిలో ఉబ్బెత్తుచుక్కలు

137. The shortest and longest days in a year are .........

(1) 21st March and 22nd December

(2) 21st June and 23rd September

(3) 23rd September and 21st June

(4) 22nd December and 21st June

ఒక సంవత్సరములో అతితక్కువ మరియు అతి ఎక్కువ పగటి సమయమును కలిగినరోజులు ........

(1) మార్చి 21 మరియు డిశంబర్ 22

(2) జూన్ 21 మరియు సెప్టెంబర్ 23

(3) సెప్టెంబర్ 23 మరియు జూన్ 21

(4) డిశంబర్ 22 మరియు జూన్ 21

**138.** For this reason, the Krishna river flows towards the East.

(1) Malwa plateau is slightly slanted towards the East.

(2) Malwa plateau is slightly slanted towards the South.

(3) Deccan plateau is slightly slanted towards the East.

(4) Deccan plateau is slightly slanted towards the West.

ఈ కారణంగా కృష్ణానది తూర్పుగా ప్రవహించి బంగాళ ఖాతంలో కలుస్తుంది.

(1) మాల్వా పీఠభూమి కొంచెము తూర్పుకు వాలి ఉండటం

(2) మాల్వా పీఠభూమి కొంచెము దక్షిణానికి వాలి ఉండటం

(3) దక్కన్ పీఠభూమి కొంచెము తూర్పుకు వాలి ఉండటం

(4) దక్కన్ పీఠభూమి కొంచెము పడమరకు వాలి ఉండటం

**139.** In this year, our national anthem, 'Jana Gana Mana' was first sung.

ఈ సంవత్సరంలో మన జాతీయ గీతం 'జన గణ మన' ప్రప్రథమంగా ఆలపించబడింది?

(1) 1905

(2) 1911

(3) 1947

(4) 1950

**140.** The statement that relates to migration is ...............

(1) Naresh went to Dubai in 2005 for employment and settled there.

(2) Ramaiah's family goes to district headquarters for labour work in the winter season and returns to his village at the outbreak of the monsoon.

(3) Raheem went to America to study higher education and returned to India after 2 years.

(4) Budege Jangam caste people of Cherlapalli leave the village before Sankranti festival and return to their village in the month of June.

ఇది వలసకు సంబంధించిన వాక్యము ............

(1) నరేష్, ఉపాధికోసం 2005 సం॥లో దుబాయ్ వెళ్ళి అక్కడే స్థిరపడినాడు

(2) రామయ్య కుటుంబం జిల్లాకేంద్రానికి శీతాకాలంలో కూలిపనికి వెళ్ళి వర్షాకాలం ప్రారంభంలో గ్రామానికి తిరిగి వస్తుంది

(3) రహీం ఉన్నత చదువులకోసం ఆమెరికా వెళ్ళి 2 సం॥ల తరువాత ఇండియాకు తిరిగి వచ్చాడు.

(4) చెర్లపల్లిలో గల బుడిగెజంగం కులస్థులు సంక్రాంతికి ముందు గ్రామం వదిలి వెళ్ళి జూన్ మాసంలో తిరిగి గ్రామానికి చేరుకుంటారు

141. Read the following statements :

i) Ghat roads are laid on hills.

ii) Metal roads save fuel.

iii) Journey is comfortable on tar roads.

iv) Laying cement roads is inexpensive.

Identify the <u>incorrect</u> statements.

ఈ క్రింది వాక్యములను చదవండి :

i) ఘాట్ రోడ్లులు కొండలపై నిర్మించబడును

ii) మెటల్ రోడ్లు ఇంధనాన్ని పొదుపు చేయును

iii) తారురోడ్ల పై ప్రయాణము చేయుట సుఖవంతము

iv) సిమెంట్ రోడ్ల నిర్మాణమునకు ఖర్చు తక్కువ

తప్పుగా వున్న జవాబును గుర్తించండి.

(1) i), iii)

(2) ii), iv)

(3) ii), iii)

(4) i), iv)

142. Dhaka, the capital of Bangladesh, is located on $90^0$ East longitude. When the time is 6.00 am in Dhaka, the Indian standard time and Greenwich mean time are respectively .............

(1) 6.30 am; 3.00 am

(2) 6.00 am; 2.00 am

(3) 5.00 am; 1.00 am

(4) 5.30 am; 12.00 midnight

బంగ్లాదేశ్ రాజధాని ఢాకా $90^0$ తూర్పు రేఖాంశము పై గలదు. ఢాకాలో సమయం ఉదయం 6 గం॥ లు అయినపుడు, ఇండియాలో ప్రామాణిక సమయం మరియు గ్రీన్‌విచ్‌లో సమయములు వరుసగా .....

(1) 6.30 am; 3.00 am

(2) 6.00 am; 2.00 am

(3) 5.00 am; 1.00 am

(4) 5.30 am; 12.00 మధ్యరాత్రి

143. These are the fundamental duties and fundamental rights respectively.

(1) Protect the environment; a citizen can live in any part of the country

(2) Seeking justice through courts of law; a citizen can receive education

(3) Protecting national integration; paying the taxes on time

(4) A citizen can follow any religion; paying the taxes on time

ప్రాథమిక విధులు మరియు ప్రాథమిక హక్కులు వరుసగా.

(1) పర్యావరణ పరిరక్షణ; ఒక పౌరుడు దేశంలో ఎక్కడైనా జీవించగల్గుట

(2) న్యాయస్థానాల ద్వారా న్యాయాన్ని పొందుట; ఒక పౌరుడు చదువుకొను అవకాశం కల్గి ఉండుట

(3) జాతీయ సమైక్యతను కాపాడుట; సకాలంలో పన్నులు చెల్లించుట

(4) ఒక పౌరుడు తనకు నచ్చిన మతాన్ని పాటించగల్గుట; సకాలంలో పన్నులు చెల్లించుట

144. The earliest Europeans who came to India for spices were ...........

(1) Britishers only

(2) Portuguese and Romans

(3) Portuguese only

(4) Britishers and Greeks

సుగంధ ద్రవ్యాల కోసం భారత దేశానికి వచ్చిన ప్రథమ యూరోపియన్‌లు .............

(1) బ్రిటిష్‌వారు మాత్రమే

(2) పోర్చుగీసు వారు మరియు రోమన్‌లు

(3) పోర్చుగీసు వారు మాత్రమే

(4) బ్రిటిష్ వారు మరియు గ్రీకులు

145. The concept of environmental studies is .............

(1) direction oriented

(2) action oriented

(3) knowledge oriented

(4) thought oriented

పర్యావరణ అధ్యయనము .............

(1) దిశానిర్దేశ మైనది

(2) చర్యాపర మైనది

(3) జ్ఞానపర మైనది

(4) ఆలోచనా పర మైనది

146. The teaching of environmental studies at the primary level aims at making a student to become a prudent consumer. The principle involved in it is the ..........

(1) principle of child centeredness

(2) principle of conservation

(3) principle of elasticity

(4) principle of activity centeredness

ప్రాథమిక స్థాయిలో పర్యావరణ విద్య ప్రవేశ పెట్టడంలో గల ఉద్దేశ్యం, విద్యార్థిని విచక్షణాయుతమైన వినియోగదారునిగా తీర్చి దిద్దడం. దీనిలో ఇమిడి ఉన్న సూత్రము .................

(1) శిశు కేంద్రీకృత సూత్రము

(2) పరిరక్షణ సూత్రము

(3) స్థితి స్థాపక సూత్రము

(4) కృత్య కేంద్రీకృత సూత్రము

147. The topics like 'changes in the seasons and climates, measurement of temperature and pressure of the atmosphere' are best examples for correlating between these subjects.

(1) Geograpy and the atmosphere

(2) Humidity and the atmosphere

(3) Science and Geography

(4) Geography and the environment

"ఋతువులు మరియు వాతావరణంలో మార్పులు", "ఉష్ణోగ్రత మరియు వాతావరణ పీడనాన్ని కొలుచుట" వంటి పాఠ్యాంశాలు ఈ క్రింది అంశాల మధ్య సహసంబంధానికి చక్కని ఉదాహరణలు.

(1) భౌగోళిక శాస్త్రము మరియు వాతావరణము

(2) గాలిలోని తేమ మరియు వాతావరణము

(3) విజ్ఞాన శాస్త్రము మరియు భౌగోళిక శాస్త్రము

(4) భౌగోళిక శాస్త్రము మరియు పర్యావరణము

148. The main purpose of learning experiences is to ..........

(1) build a rapport between the student and the content

(2) build a rapport between the student and the teacher

(3) build a rapport between the student and the classroom

(4) build a rapport between the student and the local environment

అభ్యసనానుభవాల ప్రధాన ప్రయోజనం .............

(1) విద్యార్థికి, విషయాంశానికి మధ్య సత్సంబంధాన్ని నెలకొల్పడం

(2) విద్యార్థికి, ఉపాధ్యాయునికి మధ్య సత్సంబంధాన్ని నెలకొల్పడం

(3) విద్యార్థికి, తరగతి గదికి మధ్య సత్సంబంధాన్ని నెలకొల్పడం

(4) విద్యార్థికి, స్థానిక పర్యావరణానికి మధ్య సత్సంబంధాన్ని నెలకొల్పడం

V

149. The preparation of a standardized test is based on ...............

(1) objective based teaching

(2) content based teaching

(3) type of the teaching-learning material used

(4) method of teaching adopted

ప్రామాణిక పరీక్ష తయారీ దీనిపై ఆధార పడుతుంది ..............

(1) లక్ష్యాత్మక బోధన

(2) విషయాధారిత బోధన

(3) ఉపయోగించిన బోధనాభ్యసన సామగ్రి

(4) అవలంబించిన బోధనాపద్ధతి

150. Suspended judgment is a characteristic of a person who possesses ..................

(1) future vision

(2) reflexive thinking

(3) scientific attitude

(4) reasoning and judging ability

'సరైన ఆధారం లభించుసంత వరకు తీర్పును నిలిపివేయుట' అనే లక్షణం ఈ వ్యక్తిలో ఉంటుంది .................

(1) భవిష్యత్ దృష్టి ఉన్న వ్యక్తి

(2) పరావర్తిత ఆలోచన గల వ్యక్తి

(3) శాస్త్రీయ వైఖరిగల వ్యక్తి

(4) కారణాన్వేషణ మరియు తీర్పునివ్వగల సామర్థ్యముగల వ్యక్తి